# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శనివారం | 19 జులై , 2025 | పేజీలు : 06


## డిప్యూటీ సిఎం భట్టిని సన్మానించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/దేవరకొండ** : నాగార్జునసాగర్ పవర్ హౌస్‌ను సందర్శించడానికి శుక్రవారం విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను సహచర ఎంఎల్ ఏలు, ఎంఎల్‌సిలు, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పి శరత్ చంద్రపవార్‌తో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి స్వాగతం పలికిన దేవర కొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునా యక్. అనంతరం నాగార్జున సాగర్‌ప్రధాన జలవిద్యుత్ కేంద్రాన్ని డిప్యూటి సిఎం, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సహచర ఎంఎల్ ఏలు, ఎంఎల్‌సిలు, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పి శరత్ చంద్రపవార్‌తో కలిసి సందర్శించి, ప్రెస్‌మీట్‌లో పాల్గొన్న దేవరకొండ ఎంఎల్‌ఏ బాలునాయక్ ఉన్నారు.



## మాజీ సర్పంచ్‌ల బిల్లులు చెల్లించాకే ఎన్నికలు నిర్వహించాలి

**ప్రజాపక్షం/గుండాల:** మాజీ సర్పంచ్‌ల బిల్లులు చెల్లించాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మాజీ సర్పంచ్‌లు ప్రభుత్వాన్ని కోరారు తున్నారు. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం నుండి బిల్లులు రాకపోవడంతో వడ్డీలకు డబ్బులు తెచ్చి గ్రామాలను అభివృద్ధి చేయడంలో గ్రామ సర్పంచ్‌ల పాత్ర ఎంతో ఉందని అలాంటిది వడ్డీలకు లక్షలకు లక్షలు తీసుకువచ్చి గ్రామాలను అభివృద్ధి చేస్తే నేటికి ప్రభుత్వం నుండి చిల్లిగవ్వ కూడా రాలేదని, తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఇప్పటికే చాలా మంది మాజీ సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్నారని అయిన ప్రభుత్వాలకు మాత్రం బిల్లుల విషయంలో చిత్తశుద్ధి లేకపోవడం శోచనీయం అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేటికి అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా పెండింగ్ బిల్లులను చెల్లించలేదని దీనికి తోడు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనే కసరత్తు చేస్తున్న తరుణంలో తక్షణమే మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను చెల్లించిన తర్వతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.





## సాధారణ ప్రసవాలు పెరగాలి

### జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ప్రభుత్వాసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రిని అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ డెలివరీల సంఖ్య పెంచాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు కావాల్సిన సౌకర్యాలు కల్పించాలని, శానిటేషన్ సక్రమంగా ఉండాలని, వర్షకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఎల్లవేళల అప్రమత్తంగా ఉండాలని, రోగులకు కావాల్సిన మందులు సిద్దం చేసుకోవాలని, నార్మల్ డెలివరీల సంఖ్యను పెంచాలని, డైట్ సరిగా అందించాలని కలెక్టర్ అన్నారు. హుజూర్‌నగర్ ఎన్‌ఎస్‌పి క్యాంపు నుండి వచ్చిన 45 సంవత్సరాల ఆతుకూరి సతీష్‌ను లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నందు వల్ల కలెక్టర్ అతనిని పరమార్శించి డాక్టర్స్ ఎలా చూస్తున్నారని ఆహారం సరిగ్గా ఇస్తున్నారా లేదా మంచిగా ఉంటుందాం అని అడిగి తెలుసుకున్నారు. ఆర్ఎంవో సిబ్బంది కోరత ఉన్నదని కలెక్టర్‌కు సూచించగా సిబ్బంది కొరత మా దృష్టిలో ఉన్నదని కమిషనర్‌తో మాట్లాడతానని చెప్పారు.

**మోడల్ హౌజింగ్ కాలనీ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి**

హుజూర్‌నగర్ రామస్వామి గుట్టపై నిర్మిస్తున్న హౌజింగ్ కాలనీని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కాలనీలో పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేసి త్వరలో లబ్ధిదారులకు అందజేయాలని సూచించారు. రోడ్డు, ఎలక్ట్రిసిటి నీటి వసతి త్వరగా ఏర్పాటు చేయాలని, అలాగే వర్షకాలంలో రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్ నాగార్జునరెడ్డి, ఆర్ఎంవో డాక్టర్ రవికుమార్, గైనకాలజిస్టు సింధు, జనరల్ సర్జన్ను వెంకటాద్రి, సునిల్‌కుమార్, సంతోష్, హౌజింగ్ డిఈ సిద్దార్ద, డిప్యూటి ఈఈ జంగయ్య, ఎఈ సాయిరాం, వర్క్ఇన్స్‌పెక్టర్ అబ్దుల్లా పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం


### కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

**ప్రజాపక్షం/కోదాడ:** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. పేదలకు పెద్ద ఆసరా సిఎం సహయనిధి అన్నారు. ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందన్నారు. 260 మంది లబ్ధిదారులకు రూ.85,34,500 ల చెక్కులు పంపిణీ చేశారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వేపూరి తిరపతమ్మ సుధీర్, కోదాడ మండల పార్టీ అధ్యక్షులు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, బాల్‌రెడ్డి, సుందరి వెంకటేశ్వర్లు, తూమాటి నాగిరెడ్డి లబ్ధిదారులు పాల్గొన్నారు.

**కోదాడరూరల్....** సిఎం సహయనిధి పేదలకు వరంలాంటిదని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద లాల్ పవార్, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి లు అన్నారు. శుక్రవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోదాడ మండల పరిధిలోని పలు గ్రామాలకు మంజూరైన సిఎం సహయ నిధి చెక్కులను లబ్ధిదారులకు రూ.7 లక్షల రూపాయలను పంపిణీ చేశారు. అర్హులైన పేదలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యానారాయణ, తహసిల్దార్ వాజీద్‌అలీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తూమాటి వరప్రసాదరెడ్డి, సుమన్‌రెడ్డి, కాసాని సత్యం, బండి చిన్న కోటయ్య, జక్కంపుడి రాము, ఎస్‌కె జానిమియా, ఖదీర్, నరేష్, నిఖిల్ పాల్గొన్నారు.

## మహిళలు శక్తివంతంగా ఎదగాలి

**ప్రజాపక్షం /హాలియా:** మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలని డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హాలియాలోని లక్ష్మీనరసింహ గార్డెన్ లో నియోజకవర్గస్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మహిళలకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థిక శక్తిగా ఎదగాలని సూచించారు. మహిళలు ఆర్థిక వనరులు సమకూర్చుకొని వాటిని కుటుంబానికి ఉపయోగించుకొని కుటుంబాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు. కష్టపడి మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు అండదండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడి శ్రవణ్ కుమార్, డిపిఎం రామలింగయ్య, డిపిఎం వీరయ్య, ఏపీఎం కళావతి, లలిత, అశోక్ కుమార్, లక్ష్మీనారాయణ, నరసింహ, తంగమణి, బాలు నాయక్, తదితరులు పాల్గొన్నారు.




## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండలంలో హెచ్ఎండిఏ నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. అనంతరం మండలంలోని పడమటిసోమారం గ్రామంలో లింగబసవేశ్వర స్వామి వారిని దర్శించుకొని సిజిఫ్ గ్రాంట్ ధ్వారా మంజూరైన రూ.50 లక్షలతో , హెచ్ఎండీఏ నిధులు రూ.50 లక్షలు, ఎస్సి సిఆర్ఆర్ 8 లక్షలు, డిఎంఎఫ్ రూ.10 లక్షలతో అదేవిధంగా వెంకిర్యాల గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు రూ.72 లక్షలతో, ఎస్సి సిఆర్ఆర్ రూ.9 లక్షలతో పలు అభివృద్ధి పనులకు పల్లెగూడెం గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు రూ.26 లక్షలతో, రుద్రవెల్లి గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు రూ.26 లక్షలతో, ఎస్సి సిఆర్ఆర్ రూ.5 లక్షలతో పనులకు, రఘువాపురం గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు రూ.50 లక్షతో, ఎస్సి సిఆర్ఆర్ రూ.3 లక్షలతో పనులకు, చిన్నరావులపల్లి గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు రూ.50 లక్షలతో, ఎస్సి సిఆర్ఆర్ రూ.13 లక్షలతో, బ్రాహ్మణపల్లి గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు రూ.62 లక్షలతో, ఎస్సి సిఆర్ఆర్ రూ.15 లక్షలతో పలు పనులకు, బట్టుగూడెం గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు రూ.45 లక్షలతో, ఎస్సి సిఆర్ఆర్ రూ.15 లక్షలతో పలు పనులకు, గుర్రాలదండి గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు రూ.30 లక్షలతో, ఎస్సి సిఆర్ఆర్ రూ.8 లక్షలతో పనులకు, జంపల్లి గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు రూ.40 లక్షలతో, ఎస్సి సిఆర్ఆర్ రూ.5 లక్షలతో చేపట్టిన పనులకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగళి రెడ్డి, పంజాల రామాంజనేయులు గౌడ్, జిల్లా నాయకులు పోట్రోల్ శ్యామ్ గౌడ్, గడ్డం బాల్‌రెడ్డి, సింగల్ విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సంధిగారి బసవయ్య, మాజీ ఎంపీటీసీలు బండారు ఆగమయ్య, గోలి నరేందర్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, దండెం ప్రబాకర్, పంజాల శ్రీనివాస్ గౌడ్, గూడూరు నిఖిల్ రెడ్డి, బద్దం వాసుదేవరెడ్డి పాల్గొన్నారు.





## ఉపముఖ్యమంత్రి భట్టికి స్వాగతం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క నాగార్జునసాగర్ పర్యటనకు శుక్రవారం వెళుతుండగా మార్గం మధ్యలో కొండమల్లేపల్లిలో ఆయనకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, చింతపల్లి మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు గోవర్ధన్, కాంగ్రెస్ నాయకులు పందుల వెంకటయ్యగౌడ్, మార్కెట్ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, కొల్‌ముంతల్‌పహాడ్ మాజీ సర్పంచ్ రవినాయక్, నీలం శ్రీనివాస్‌యాదవ్, నజీర్ మౌలానా, కొర్ర నాగరాజునాయక్ పాల్గొన్నారు.

## అనగాష్టమవి వ్రతాలు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** స్థానిక రైల్వేకాలనీ శ్రీసాయిదత్త ఆశ్రమంలో శుక్రవారం సామూహిక శ్రీ అనగాష్టమి వ్రతాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం శ్రీ దత్తాత్రేయుడి విగ్రహానికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించిన అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి మట్టయ్య, జగన్నాధరావు, సోమన్న, జానకిరాముడు, శ్రీనివాస్‌బాబు, విక్రమ్, రవికిరణ్, అంజిబాబు, వాసు పాల్గొన్నారు.

## సామాజిక భద్రత పథకాలు ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలి

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మండల కేంద్రంలో కెనరా బ్యాంక్, సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిజర్వ్ బ్యాంక్ ఏజిఎం లక్ష్మి శ్రావ్య హాజరై మాట్లాడుతూ అకౌంట్ కలిగి ఉన్న ప్రతి ఒక్కరు సామాజిక భద్రత పథకాలైన సురక్ష బీమా యోజన, జీవన్ జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు పొందాలని రిజర్వ్ బ్యాంక్ గుర్తించిన సంస్థలలో మాత్రమే లోన్లు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ మేనేజర్ చిన్న, అసిస్టెంట్ ఎల్‌డిఎం వంశీ, ఎస్ఎస్‌టి కోఆర్డినేటర్లు పురుగుల మల్లేష్, నోముల ప్రవీణ్, వివోఏలు అరుణ, లావణ్య, సునీత మహిళా సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ముగ్గురు కానిస్టేబుళ్లకు హెడ్‌కానిస్టేబుల్‌గా పదోన్నతి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** నడిగూడెం పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ ఉపేందర్, పాలకవీడు పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న బి.వెంకటేశ్వర్లు, మునగాల పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న జి.శ్రీకాంత్ లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్‌పిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పదోన్నతి పొందిన ముగ్గురు హెడ్ కానిస్టేబుళ్లకు ప్రమోషన్ ఉత్తర్వులు అందజేసి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌పి కె.నర్సింహా మాట్లాడుతూ ఉద్యోగన్నతితోపాటు బాధ్యతలు పెరుగుతాయని, బాధ్యతలకు అనుగుణంగా విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఉత్తమ సేవలు అందించి ప్రజల మన్ననలు పొంది పోలీస్‌శాఖకు మంచిపేరు తేవాలని కోరారు. తోటి సిబ్బందిని గౌరవించి సమన్వయంతో ముందుకెళ్లాలని, ఆరోగ్యం పట్ల కుటుంబాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి రవీందర్ రెడ్డి, ఎఆర్ అదనపు ఎస్‌పి జనార్ధన్‌రెడ్డి, ఎఆర్ డిఎస్‌పి నర్సింహాచారి, పోలీస్ సంఘం అధ్యక్షులు రామచందర్‌గౌడ్ పాల్గొన్నారు.

## అకాల వర్షానికి కూలిన ఇల్లును పరిశీలన



**ప్రజాపక్షం/భువనగిరి :** భువనగిరి పట్టణ 10వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలో నిన్న రాత్రి కురిసిన అకాల వర్షానికి పురాతనమైన శిథిలావస్థలో ఉన్న మహమ్మద్ నజీమా ఇల్లు పూర్తిగా కుంగిపోయి ఇల్లు దసిగిపోయింది. స్థానిక మాజీ కౌన్సిలర్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ మహమ్మద్ నజీమా ఇల్లును సందర్శించి అధైర్య పడొద్దు ధైర్యంగా ఉండాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నేతృత్వంలో మీకు ఇందిరమ్మ ఇల్లు వెంటనే మంజూరు అయ్యేటట్లుగా ఏర్పాట్లు చేస్తామని ధైర్యం చెప్పారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలో కూడా ఎంతోమంది నిరుపేదలు ఖాళీ స్థలం కలిగి ఉన్నా కూడా ఇల్లు నిర్మించుకోలేక వాళ్ళ ఆర్థిక స్తోమత సరిగా లేకపోవడంతో సొంతింటి కల నిజం చేసుకోలేక ఎంతోమంది అభాగ్యులు పురాతనమైన శిథిలా వ్యవస్థలో ఉన్న ఇండ్లలోనే జీవనం కొనసాగిస్తున్నారు. అలాంటివారికి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి హౌసింగ్ బోర్డు కాలనీ ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఇండ్లు నిర్మాణం చేపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు అధ్యక్షులు అమానుతుల్లా కవిత బాలేశ్వర్, శేఖర్ నర్సింగ్ రావు, శేఖర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, మధు పాల్గొన్నారు.

## మాలల ఓట్లువేసి గెలిపిస్తే ఇదేనా బహుమానం?




**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** మాలలకు రోస్టర్ పాయింట్ సంఖ్యను ఏడుకు మార్చాలని మాలలు ఓట్లువేసి గెలిపిస్తే ఇదేనా ఇచ్చే బహుమానం అని మాల సంఘాల జెఎసి రాష్ట్ర చైర్మన్ మందాల భాస్కర్ అన్నారు. మాల సంఘాల జెఎసి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో శుక్రవారం ఎస్సీ కమ్యూనిటి హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో మాలలు సుమారు 36 లక్షలు ఉన్న మాలలు సామాజిక వర్గానికి రోస్టర్ పాయింట్ 22 కేటాయించడం విద్యా ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ లు దక్కకుండా చేయడం అన్యాయమని అన్నారు. దీనిని పూర్తిగా మాల సంఘాల జెఎసి నాయకులు వ్యతిరేకిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో మాపాత్ర కీలకమని అన్నారు. మాలలకు రోస్టర్ పాయింట్లను తగ్గించుకుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. రోస్టర్ పాయింట్ల సాధన కోసం మాల సంఘాల జెఎసి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలలజెఎసి చీఫ్ కోఆర్డినేటర్ తాళ్లపల్లి రవి, గ్రేటర్ హైద్రాబాద్ అధ్యక్షులు బేర బాలకిషన్, రాష్ట్ర మాల జెఎసి మహిళ అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, రాష్ట్ర కమిటి సభ్యులు చేపూరి నర్సింహ, వీర్జాల వేణు, జాకబ్, ప్రతాప్, సైదులు, కట్టా మురళి, రాహుల్, బోయిల అఖిల్, బాగ్యమ్మ, నాగయ్య, వేణు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పిఆర్‌టియు



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో పీఆర్టీయూ టీఎస్ ఎల్లప్పుడు ముందుంటుందని మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు కే.ఉమా శేఖర్, శ్రీపతి నరేందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని వివిధ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మోటకొండూర్, ఆత్మకూర్ మండల విద్యాశాఖ అధికారులు కే.రఘురాంరెడ్డి, మహదేవరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కొడపర్తి సోమయ్య, బి.ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ ఉపాధ్యక్షులు లోకేష్ కుమార్, నర్సిరెడ్డి, జిల్లా శాఖ బాధ్యులు వై.రాజశేఖర్, సురేందర్ రెడ్డి, నాయకులు విశ్వరూపం, సుధారాణి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## దొడ్డ నారాయణరావు త్యాగజీవి

**ప్రజాపక్షం/తుంగతుర్తి (తిరుమలగిరి):** కామ్రేడ్ దొడ్డ నారాయణరావు గొప్ప త్యాగజీవి అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎల్లంల యాదగిరి అన్నారు. శుక్రవారం తిరుమలగిరి మండల చౌరస్తాలో కామ్రేడ్ దొడ్డ నారాయణరావు సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ సాయుధపోరాట యోధుడు, పేద ప్రజల పక్షపాతి అని కొనియాడారు. పార్టీ ఇచ్చిన పోరాటాలు కాకుండా సామాజిక పోరాటాలు చేసిన గొప్ప యోధుడని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎస్‌డి ఫయాజ్‌మియా, రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి తిపిరాల శ్రీకాంత్, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఇక్బాల్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు జంపాల మల్లయ్య పాల్గొన్నారు.

## కన్నేపల్లి మోటార్లు ఆన్‌చేసి కాళేశ్వరం నీళ్లు తుంగతుర్తికి ఇవ్వాలి



**ప్రజాపక్షం/తుంగతుర్తి:** కాళేశ్వరం వద్ద గోదావరి నది పొంగి నీళ్లు సముద్రం పాలు అవుతుందని కన్నేపల్లి వద్ద కెసిఆర్ ఏర్పాటు చేసిన బహుబలి మోటార్లు నడిపి కరువుతో అల్లాడుతున్న తుంగతుర్తి ప్రాంత రైతాంగానికి కాళేశ్వరం నీళ్లు ఇవ్వాలని బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. శుక్రవారం తుంగతుర్తి మొయిన్‌రోడ్డుపై బిఆర్‌ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. విచిత్ర వేషాదారణలో వినూత్న రీతిలో ప్రదర్శన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుండగాని రాములుగౌడ్, వైస్ ఎంపిపి మట్టపల్లి శ్రీశైలం, దొంగరి శ్రీనివాస్, తునికి లక్ష్మి , గుడిపాటి వీరయ్య, కడారి దాసు, మట్టపల్లి వెంకట్, సిహంద్రి, క్రాంతి, వెంకన్న, నల్లబెల్లి వెంకటేష్, మల్లేష్, మల్లెపాక రాములు, షేక్ జానీ, యాదగిరి, భాస్కర్, చింతకుంట్ల మనోజ్, దూదిగాని లింగయ్య పాల్గొన్నారు.

## ఎఐబిఎస్ఎస్ జిల్లా మీడియా కో-ఆర్డినేటర్‌గా వీరన్ననాయక్

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** ఆల్ ఇండియా బంజార సేవా సంఘం సూర్యాపేట జిల్లా మీడియా కోఆర్డినేటర్‌గా గుగులోతు వీరన్న నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బంజార్ భవన్‌లో జరిగిన సంఘ జిల్లా కమిటి సమావేశంలో ఎఐబిఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లూనావత్ పాండునాయక్, జిల్లా అధ్యక్షులు గుగులోతు నాగునాయక్ ల చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వీరన్ననాయక్ మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా కమిటిల సహకారంతో జిల్లాలో సంఘ బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారు. అనంతరం ఎఐబిఎస్ఎస్ నాయకులు బంజార ఉద్యోగ సంఘం నాయకులు వీరన్ననాయక్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.





## మోత్కూర్ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా భిక్షపతి

**ప్రజాపక్షం/మోత్కూర్ :** మోత్కూరు మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు మహేశ్వరం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నూతన సభ్యులను చేర్చుకొని కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అధ్యక్షులుగా పోచం బిక్షపతి కార్యనిర్వాహక అధ్యక్షులుగా వేముల నారాయణ, ఉపాధ్యక్షులుగా వంగరి యాదగిరి, చిలక రాములు, ప్రధాన కార్యదర్శిగా జిల్లా రవీందర్, కోశాధికారిగా గుర్రం అంబదాసు, సహాయ కార్యదర్శులుగా పోచం విమల, పోచం శ్రీను, ప్రచార కార్యదర్శులుగా మహేశ్వరం శ్రీను, పగడాల లక్ష్మి నర్సు, డైరెక్టర్లుగా మహేశ్వరం నాగరాజు, కస్తూరి లక్ష్మయ్య, చిట్టిప్రోలు శంభు లింగం, మహేశ్వరం హనుమంతును ఎన్నుకున్నారు. గంగుల రాములు, నల్ల యాదగిరి, తాటి లక్ష్మణ్, మసురం కృష్ణయ్య, గుండు ప్రసాద్ పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ అంత్యక్రియల్లో మాజీ ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి మండలంలోని కూనూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కూనూరు గ్రామ మాజీ సర్పంచ్ డోకే బాల కృష్ణ ఇటీవల మృతి చెందాడు. ఈ మేరకు ఆయన మృత దేహంపై భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి పువ్వుల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంత్యక్రియలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, మాజీ జెడ్పిటిసి సుబ్బూరు బీరు మల్లయ్య, ప్రధాన కార్యదర్శి నీల ఓంప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు.

## తుర్కపల్లి ఎంపిడిఓగా గీతారెడ్డి బాధ్యత స్వీకరణ

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల అనుసారాం ప్రకారం తుర్కపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీఓగా లెంకల గీతారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మూడుచింతల మండలం నుండి తుర్కపల్లి మండలానికి బదిలీపై ఎంపీడీఓగా బాధ్యత చేపట్టిన గీతారెడ్డికి ఇంచార్జ్ ఎంపీడీఓగా బాధ్యత నిర్వహించిన ఎంపీఓ డి,వెంకటేశ్వర్లు శాలువాతో సత్కరించి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ పి.ప్రవీన్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ జహంగీర్, సంతోష్, ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## బిసి రక్షణ చట్టానికి ప్రతి ఒక్కరూ కృషి



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** ఇటీవల బీసీలపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో బిసి రక్షణ చట్టం ఆవశ్యకత రౌండ్ టేండ్ సమావేశంను సోమాజిగూడ ప్రెస్ క్లబ్ బిసి సమాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి పొలిటికల్ జేఏసీ చౌటుప్పల్ మున్సిపాలిటీ & మండల కన్వీనర్ గట్టు మొగలయ్య ముదిరాజ్ పాల్గొనీ మాట్లాడారు. బీసీలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ బీసీల రక్షణ చట్టం కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. వెనుకబడిన తరగతులపై వివక్ష మరియు అణిచివేత నిరోధక చట్టం అమలకు ప్రతి ఒక్క బీసీ కులాలు సమైక్యంగా పోరాడి పునరావాసం, న్యాయం, గౌరవం కల్పించేందుకు చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ నాయకులు సంగెం సూర్యారావు, బొడ్డుపల్లి చంద్రశేఖర్, మోడల శ్రీనివాస్ సాగర్, వట్టి జానయ్య యాదవ్, మేకపోతుల నరేందర్ గౌడ్, వివిధ బీసీ సంఘాల నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తం



**ప్రజాపక్షం/మునగాల:** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీమ్‌లీడర్ పల్లెల లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కళాజాత కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి ప్రతి ఒక్కరికి అందేలా అవగాహన కల్పించడం జరుగుతుందని చెప్పారు. వర్షకాల సీజన్ రావడంతో ప్రతి ఒక్కరు బాధ్యతగా పరిసరాల పరిశుభ్రత పాటించి మురుగునీరు నిల్వ లు లేకుండా చూడాలని, ఈగలు, దోమలు నివారణ చేయాలని, డెంగ్యూ, మలేరియా వంటి రోగాల బారీన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాకారులు పాలకుర్తి శ్రీకాంత్, గంటబిక్షపతి, పల్లెల రాము, గడ్డం ఉదయ్, పాక ఉపేందర్, మాగి శంకర్, కందమళ్ల నాగలక్ష్మి, గజ్జి మంజుల, సిరిపంగి రాధ, యల్లమ్మ పాల్గొన్నారు.

## ఆటోలు నడిపే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** ఆటోలు నడిపే ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, లేని ఆటో డ్రైవర్లు త్వరగా లైసెన్స్ ఇప్పించడం కోసం జిల్లా ఎస్పి కె.నర్సింహా అదేశాల మేరకు ఆటోడ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ మేళ నిర్వహిస్తున్నామని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నెలలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆటోడ్రైవర్‌కు నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో ఆటో డ్రైవర్లకు ఎస్పి ఇచ్చిన హామీ మేరకు ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని అర్హులైన వారు ఈనెల 25వ తేదీ వరకు సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. పేర్లు నమోదు చేసుకునే వారు రెండు పాస్‌ఫోటోలు, ఆధార్‌కార్డు, పదవ తరగతి మెమో లేదా, పాన్‌కార్డు వెంట తెచ్చుకోవాలని అన్నారు. జిల్లా రోడ్డు ట్రాన్స్‌ఫోర్టు శాఖ వారి సమన్వయంతో లైసెన్స్‌లు త్వరగా ఇప్పించడం జరుగుతుందని అన్నారు. ప్రమాదాల్లో మరణించిన వాహనదారుడికి డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడం వల్ల చాలా సందర్భాల్లో ఇన్సూరెన్స్ లాంటి సదుపాయాలు పొందలేకపోయారని తెలిపారు. సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఎస్ ఐ సాయిరాం 87126 86034 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్:** హరితహారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ ముసక్ అహ్మద్, కోరారు.హరితహారం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలో ని 41వ వార్డు పద్మావతి కాలనీలో మున్సిపల్ కమిషనర్ తో పాటు మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఛైర్మెన్ అబ్బగోని రమేష్,,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహనరెడ్డి, మాజీ కౌన్సిలర్, కేసాని వేణుగోపాల్ రెడ్డి లు కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరితహారం కార్యక్రమం లో భాగంగా పట్టణంలోని ప్రజలందరూ తమ వంతు బాధ్యత గా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని వారు సూచించారు. నేతి రఘుపతి, ఆంజనేయులు, ,మహిళలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కృష్ణయ్యను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/డిండి;** డిండి మండలం తవక్లాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సినియర్ నాయకులు పొన్నగంటి కృష్ణయ్య అనారోగ్యంతో హైదరాబాద్ లోని ఓమ్నీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ శుక్రవారం ఆసుపత్రికి వెళ్ళి కృష్ణయ్యను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఆయన సూచించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ అలివేలు కృష్ణయ్య, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.





## వందపడకల ఆసుపత్రిని త్వరితగతిన పూర్తి చేయాలి

**ప్రజాపక్షం / చౌటుప్పల్ :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో నిర్మాణంలో ఉన్న వంద పడకల ఆసుపత్రి త్వరితగతిన పూర్తి చేసి పేద ప్రజలకు ఉచిత వైద్యం అందుబాటులోకి తీసుకురావాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం డివైఎఫ్ఐ బృందం ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న ఆసుపత్రిని పరిశీలించారు. వంద పడకల ఆసుపత్రి పూర్తయితే పేద ప్రజలకు వైద్యం అందుబాటులో ఉంటుందని, తక్షణమే పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేసి వంద పడకల ఆసుపత్రిని పూర్తిచేయాలని డివైఎఫ్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు నత్తి నరేష్, నాయకులు పల్లె శివకుమార్, బొమ్మగాని వెంకన్న, బండారు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు తాగునీటి బాటిళ్లు అందజేత



**ప్రజాపక్షం/మోత్కూర్ :** పేద విద్యార్థులకు అండగా నిలబడటమే కోక బిఆర్ ఫౌండేషన్ లక్ష్యం అని గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు, కోక బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోక బిక్షం అన్నారు. శుక్రవారం మోత్కూరు పట్టణంలో స్థానిక అంగడి బజార్‌లోని ప్రాథమికోన్నత పాఠశాలలో 162 మంది విద్యార్థులకు తాగునీటి బాటిళ్లలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బిక్షం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని పేర్కొన్నారు. ఆ పాఠశాల ఉపాధ్యాయులు అరుణాదేవి, జి.మల్లేశం, సౌజన్య, లలిత, ఆండాలమ్మ పాల్గోన్నారు.

## సాగర్ ఎడమ కాలువకు వెంటనే నీటిని విడుదల చేయాలి

**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్:** ఉమ్మడి జిల్లాలో వర్షాలు లేకపోవడం వలన రైతులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నా ప్రస్తుత పరిస్థితులలో నాగార్జునసాగర్ ఆయకట్టు ఎడమ కాలువకు వెంటనే నీటిని విడుదల చేయాలని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎగువన కురిసిన వర్షాలతో కృష్ణా నదికి భారీగా వరద నీరు వస్తుంది రోజుకు రెండు అడుగుల పెరుగుతున్నప్పటికీ ఎడమ కాలుకు నీరును విడుదల చేయకపోవడం చాలా విచారకరం అన్నారు. గత ఏడాది సాగర్ జలాశయంలో 528 అడుగుల నీరు ఉన్నప్పుడే కాలువలకు నీటిని విడుదల చేశారు 560 అడుగులకు పెరిగిందని ప్రభుత్వం చొరవ తీసుకొని వెంటనే నీటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్, ఉపాధ్యక్షులు ఎల్ క్రాంతి కుమార్, కార్యదర్శులు పులి పాపయ్య , వెంకట్ రెడ్డి, కిరణ్ కుమార్, జగన్నాథం పాల్గొన్నారు.



# అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు : కలెక్టర్



**ప్రజాపక్షం/(పాలకీడు)నేరేడుచర్ల/గరిడేపల్లి:** జిల్లాలో విద్య, వైద్యం సంక్షేమ హాస్టల్‌లో జిల్లా అధికారులచే అకస్మిక తనిఖీలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ అన్నారు. శుక్రవారం తనిఖీలు చేపట్టినప్పుడు ఉద్యోగులు అందుబాటులో లేకపోయిన, హాస్టల్‌లో మెను అమలు చేయకపోయినా సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు పాలకీడు మండల కేంద్రంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి శంకర్ ప్రభుత్వ ఎస్‌టి బాలుర వసతిగృహంను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. మెను ప్రకారం విద్యార్థులకి భోజనం ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థుల హాజరు పట్టిక వివరాలను పరిశీలించి, హాజరుకాని విద్యార్థులు ఎందుకు హాస్టల్‌కు రావడంలేదని కారణాలు అడిగి తెలుసుకున్నారు. గరిడేపల్లి మండలంలో జిల్లా ఆడిట్ అధికారి శ్యామ్‌సుందర్ గరిడేపల్లి మండల కేంద్రం, మరికుంట గ్రామంలో నర్సరీలు పరిశీలించారు. వనమోహత్సవానికి ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. తదుపరి గరిడేపల్లి లోని ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతిగృహన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ లో ఉన్న టాయిలెట్స్ శుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. జిల్లా మైనార్టీ అధికారి జగదీశ్వర్‌రెడ్డి చివ్వెంలలోని కెజిబివిని జిల్లా కలెక్టర్ అదేశాలను సారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెను ప్రకారం తయారు చేసిన భోజనాలను పరిశీలించారు. పిల్లలతో ముఖాముఖి నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇకనుంచి మండల ప్రత్యేక అధికారులు నిర్లక్ష్యంగా ఉన్న అధికారులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరు విధులు నిర్వహించాలని అన్నారు.



## అక్రమ రవాణాపై చర్యలు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** నిషేధిత వస్తువుల అక్రమ రవాణా అరికట్టడంతో పాటు నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోచంపల్లి చౌటుప్పల్ రూరల్ సిఐ రాములు హెచ్చరించారు. గురువారం ఆయన ఎస్సై అస్క రెడ్డితో కలిసి రాచకొండ కమినర్ ఆదేశాల మేరకు దేశ్ముఖి గ్రామం నుండి కవాడిపల్లి గ్రామానికి వెళ్ళు దారిలో, పోచంపల్లి పోలీస్ స్టేషన్ బార్డర్‌లో నాకాబందీ బందో బస్తు నిర్వహించారు. ప్రత్యామ్నాయ మార్గాలలో తిరిగే వాహనాలను విస్తృత తనిఖీలు చేసి ప్రధాన రోడ్డు మార్గంలో వెళ్ళేటట్లుగా వాహనాలను మళ్ళించారు. ఈ సందర్భంగా నెంబర్ ప్లేట్లు సరిగా లేని, లైసెన్స్ ఇన్సూరెన్స్ లేని వాహనాలను తనిఖీ చేశారు. . ఆరమ్డ్ పోలీస్ బృందం, స్థానిక ఎస్సై సైదిరెడ్డి పోలీసులు ఆయన వెంట ఉన్నారు.



## తహసీల్దార్ శ్రీనివాస్‌గౌడ్‌కు సిపిఐ నాయకుల సన్మానం

**ప్రజాపక్షం/డిండి;** డిండి తహశీల్దార్‌గా ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన హనుమంతు శ్రీనివాస్‌గౌడ్‌ను శుక్రవారం సిపిఐ నాయకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దీన్, మండల కార్యదర్శి కనకాచారి, సహాయ కార్యదర్శి శైలేష్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## రామకోటి స్తూప దేవాలయంలో ఘనంగా పూజా కార్యక్రమాలు



**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్:** ఆషాడ మాసంలో వచ్చే శాఖంబరి ఉత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని బీట్ మార్కెట్ యార్డ్ లో గల శ్రీ వాసవి మాత ఉమామహేశ్వర స్వామి సహిత రామకోటి స్తూప దేవాలయం లో శ్రీ శాకంబరి అవతారంలో శ్రీ ఉమామహేశ్వరి మాతను శ్రీ వాసవి మాతను వివిధ రకాల కూరగాయలతో పండ్లతో అలంకరించి అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు.అదేవిధంగా ఆలయ పూజారి కనగల హరికృష్ణ శర్మ చే అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించి అమ్మవార్లకు మహా ప్రసాద నివేదన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీ ఓరుగంటి పరమేష్, వ్యవస్థాపక అధ్యక్షులు రేపాల భద్రాద్రి రాములు , ఆలయ సెక్రెటరీ గజ్జల వెంకన్న, ట్రెజరర్ కుక్కడపు శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు బండారు వెంకటేశ్వర్లు, మాజీ కార్య నిర్వహణ అధ్యక్షులు మేడమ్ విశ్వప్రసాద్, సోమవరపు రాజేశ్వర రావు, గుడిపాటి సత్యనారాయణ, శివకోటి నెహ్రు, మిట్టపల్లి రాజేందర్, పోల బిక్షపతి, మిట్టపల్లి వాస్తవ్, వనమా నరసిం హ దాతలు, ట్రస్ట్ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక డంప్ వ్యక్తులపై కేసు నమోదు



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండలంలోని చిర్రగూడూరు గ్రామంలో ఇసుక డంప్ చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్.వెంకట్ రెడ్డి తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం వారికి అందిన సమాచారం ప్రకారం, హెడ్ కానిస్టేబుల్ ఓ.వెంకన్న, అందుబాటులో ఉన్న ఫోర్సుతో పాటు చిరగూడూరు గ్రామానికి రాత్రి 08.00 గంటల సమయంలో చిర్రగూడూరు గ్రామంలోని కూటికంటి రమేష్ ఇంటి వద్ద వెళ్లి చూడగా అక్కడ ఇసుక డంప్ చేసి అక్రమంగా తరలించడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా వారి పేర్లు A1 బండి సాయి కుమార్ S/o చంద్రయ్య, వయస్సు 25 సంవత్సరాలు, కులం గౌడ్, చిర్రగూడూరు పై వ్యక్తి చిర్రగూడూరు గ్రామ శివార్లలోని బిక్కేరు వాగు నుండి ప్రభుత్వ అనుమతి మరియు లైసెన్స్ లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారని , డంప్ చేస్తున్నారని చుట్టుపక్కల గ్రామాలకు ఇసుక రవాణా చేస్తున్నారు. పోలీసులు 24 టన్నుల ఇసుక డంప్ ను స్వాధీనం చేసుకున్నారు. పోలీస్ వారు నిందితుడిని అదుపులోకి తీసుకుని రాత్రి 11:30 గంటలకు P.Sకి తీసుకువచ్చి, అడ్డగూడూరు PS యొక్క సూమోటో కేసు నమోదు చేశారు.

## జిల్లా స్థాయి ఉత్తమ మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ అవార్డు




**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండలంలోని చిన్నరావులపల్లి గ్రామంలో ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న కైరంకొండ సరస్వతి శుక్రవారం యాదాద్రి భువనగిరి కలెక్టర్ జిల్లా కలెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ (ఫిమేల్) అవార్డు అందుకున్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో హెల్త్ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ స్థాయిలో పని చేస్తున్న ఉత్తమ ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న అవార్డులు అందజేశారు. ఇందులో భాగంగా బీబీనగర్ మండలంలో సరస్వతికి ఫిమేల్ విభాగంలో జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు పొందిన సందర్భంగా మండల వైద్యసిబ్బంది ఆమెను అభినందించారు.

## ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు



**ప్రజాపక్షం/నిడమానూరు:** మూడు సంవత్సరాలు రైతు ఆయిల్ పామ్ సాదితే 30 సంవత్సరాలు అది రైతును సాదుతుంది. ఆయిల్ పామ్ ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ లో భాగంగా, ఏమిరెడ్డి లక్ష్మమ్మ వేణుధర్ రెడ్డి, వేంపాడు శివారు, నిడమానూరు మండలం, 11.5 ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో, ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి పిన్నపరెడ్డి అనంత రెడ్డి చేతుల మీదుగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంటకు ప్రత్యామ్నాయంగా, అధిక దిగుబడి ఆదాయాన్ని అందించే సులభతరమైన వాణిజ్య పంట అయినటువంటి ఆయిల్ పామ్ పంట సాగు ఎందుకు చేయాలో రైతులకి వివరించారు. ఎకరానికి వరి పంట మీద రెండు కార్లు కలిపి సంవత్సరానికి కేవలం 30 వేల రూపాయలు మాత్రమే నికర ఆదాయం వస్తుంది అని గ్రామ రైతులు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో నిడమానూరు ఉద్యాన వన అధికారి రిషిత,ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులు భరత్, ప్రసాద్, రాంప్రసాద్, సతీష్ డ్రిప్ కంపెనీ ప్రతినిధులు రాజశేఖర్ మరియు గ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో డ్రై ఫైడేను పురస్కరించుకొని డిపివో సునంద పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. వానా కాలం దృష్టా ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటూ నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని నీరు నిల్వ ఉంటే దోమలు చేరి విష జ్వరాలు ప్రభలే ప్రమాదం ఉందని, ప్రజలు తగు జాగ్రతలు తీసుకొని పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుంటూ ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇండ్లు నిర్మించుకోవాలని సూచించారు. అనంతరం మసాన్‌పల్లి గ్రామంలోని కోర్టు కేసులో ఉన్న బస్టాండ్ స్థలాన్ని పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో దేవేందర్, పంచాయతీ సెక్రటరీలు మునీవర్, బాలలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానోపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలి



**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్:** ఉపాధ్యాయురాలని మానసిక ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రధానోపాధ్యాయులు శ్రీహరిని వెంటనే సస్పెండ్ చేయాలని ఆల్ ఇండియా బంజార సేవా సంఘ్ జిల్లా అధ్యక్షులు నాగునాయక్ అధికారులను డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విద్యాధికారి అశోక్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆత్మకూర్ ఎస్ మండంలోని నెమ్మికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్రం బోధిస్తున్న గిరిజన మహిళ ఉపాధ్యాయురాలు సుకన్యను కావాలని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిల్లుట్ల శ్రీహరి మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. తరగతుల నిర్వహణతో పాటు కులం పేరుతో దూషిస్తూ మానసిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థులకు విద్య బుద్దులు నేర్పించాల్సిన ప్రధా జిల్లా అధికారులు ఈ విషయమై సమగ్ర విచారణ చేసి వేధింపులకు పాల్పడుతున్న ప్రధానోపాధ్యాయుడు విధుల నుండి తొలగించాలని లేని పక్షంలో సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐబిఎస్ఎస్ జిల్లా నాయకులు పులియానాయక్, భూక్య మహేష్‌నాయక్, వివినాయక్, రఘునాయక్, శంకర్‌నాయక్, రవీందర్‌నాయక్, మోహన్‌నాయక్, రాజు నాయక్ పాల్గొన్నారు.

## కాలువ పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** లక్షల ఎకరాలకు సాగునీరందించే జిల్లాలోని అతిపెద్ద ప్రాజెక్ట్ ఐన నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టు నుండి నార్కట్‌పల్లి పట్టణ పెద్ద చెరువులోకి నీరు అందించే కాలువ పనులను రైతులను ఒప్పించి వారి భూమిల నుండి పైపులేన్ ను వేసే పనులను నిరంభ్యంతరం తెలుపకుండా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, మాజీ ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నరెందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాష్ట్ర మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు పంచారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ మాజీ ఛైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, బీఆర్ఎస్ నియోజకవర్గ యువ నాయకుడు నల్లమోతు సిద్దార్థ, డీసీఎంఎస్ వైస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింత రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, నాయకులు యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, అన్నభీమోజు నాగార్జునచారి ఉన్నారు.



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ మంత్రి, సూర్యపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మ దినాన్ని పురస్కరించుకుని శుక్రవారం చౌటుప్పల్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, మున్సిపల్ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకట రెడ్డిల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పెద్దింటి బుచ్చిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు చిన్నం బాల రాజు, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, తాడురీ పరమేశ్, ముప్పిడి శ్రీనివాస్ రెడ్డి, ఢిల్లీ శంకర్ రెడ్డి, కొత్త పర్వతాలు యాదవ్, ఆరుట్ల లింగస్వామి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండల కేంద్రంలో మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు శుక్రవారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, పూలపల్లి జనార్ధన్ రెడ్డి, పాశం విష్ణువర్ధన్ రావు, నాగులపల్లి దేవగిరి, మాదాను ఆంథోని పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మునుగోడు:** మాజీ జిల్లా మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం హైదరాబాదులో ఆయన నివాసంలో మునుగోడు మండల బిఆర్ఎస్ నాయకులు కలిసి శాల్వలతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. జగదీష్‌రెడ్డిని కలిసిన వారిలో బిఆర్ఎస్ నాయకులు మారగొని అంజయ్య, మేకల శ్రీనివాస్ రెడ్డి, దాడి శ్రీనివాస్ రెడ్డి, భవనం శ్రీనివాస్ రెడ్డి, పోలగోని సైదులు గౌడ్, ఈద శరత్ బాబు,ఐతగోని విజయ్ గౌడ్ శీర్గమల్ల కిషోర్, సురిగి లింగస్వామి, తదితరులు కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

**ప్రజాపక్షం/హాలియా:** మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు హాలియాలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం హాలియాలోని మాజీ ఆప్కాబ్ చైర్మన్ ఎడవల్లి విజయేందర్ రెడ్డి నివాసంలో ఎమ్మెల్సీ మంకెన కోటి రెడ్డి కేక్ కట్ చేసి కార్యకర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, ఆవుల పురుషోత్తం, వడ్డే సతీష్ రెడ్డి, దోరెపల్లి వెంకటేశ్వర్లు, బివి రమణ రాజు, రాము నాయక్, కలకొండ వెంకటేశ్వర్లు, మహమ్మద్ జలీల్, మనాది శేఖర్, మనాది పురుషోత్తం, అంజద్ ఖాన్, షేక్ జానీ, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/డిండి:** డిండి మండల కేంద్రంలో శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై శుక్రవారం బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ప్రజలకు పండ్లను పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు లింగమయ్య, పీర్‌మహోమ్మద్, తిరుపతయ్య, చంద్రయ్య, గోపాల్, జైపాల్, మైనుద్దీన్, యువజన అధ్యక్షులు రషీద్, జయవర్ధన్, బాసిద్, ఖలీల్, రామస్వామి, నసీర్, శ్రీశైలం, రామచంద్రయ్య, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్:** మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఉద్యమకాలం నుండి కేసీఆర్‌కు వెన్నంటి ఉంటూ, ఎన్నో అటుపోట్లు ఎదుర్కొని ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి కృషి చేసారని దేవరకొండ మాజీ శాసనసభ్యులు,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి పుట్టిన



రోజు సందర్భంగా శుక్రవారం పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో నల్లగొండ మాజీ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డితో కలిసి కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కనగల్, తిప్పర్తి,మండల పార్టీ అధ్యక్షులు అయితగోని యాదయ్య, పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, దేప వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.




**ప్రజల పక్షం/మర్రిగూడ:** నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి వేడుకల సందర్భంగా శుక్రవారం ఆయన నివాసంలో బిఆర్ఎస్,రాష్ట్ర నాయకులు అనంతరాజు గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు, కార్యక్రమములో రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.అదేవిధంగా మర్రిగూడ చౌరస్తాలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.



**ప్రజాపక్షం/దేవరకొండ;** మాజీ విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్. ఆయన వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు టివిఎన్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



## నిలిచిపోయిన శివారెడ్డిగూడెం- వంకమామిడి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** నిలిచిపోయిన శివారెడ్డి గూడెం వంక మామిడి బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని కోరుతూ శుక్రవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల సంజీవరెడ్డి, నోముల బస్వారెడ్డి, నోముల మమత, శ్రీనివాస్ రెడ్డిలు వినతి పత్రాన్ని సమర్పించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఏళ్లుగా ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తికాక అసంపూర్తిగా నిలిచిపోయి రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని టెక్నికల్ సమస్యలను పరిష్కరించి ప్రజలకు బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని అభ్యర్థించారు.

## జర్నలిస్ట్‌ల ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలి

**ప్రజాపక్షం/బీబీనగర్ :** జిల్లా వ్యాప్తంగా నెలకొన్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం బీబీనగర్ మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ ( ప్రింట్, ఎలక్ట్రానిక్)లో పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జర్నలిస్టులకు అందించిన ఇండ్ల స్థలాల పట్టాలను ఇచ్చినప్పకిని ప్లాట్‌లను చూపించకపోవడం బాధాకరమని అన్నారు. ఈ ప్రభుత్వమైనా జర్నలిస్టుల ఇండ్ల సమస్యలను వెంటనే పరిష్కరించి జర్నలిస్టలకు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. జర్నలిస్టులకు సొంత ఇండ్లు లేక అద్దె ఇండల్లో ఉంటూ జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ గృహ పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు.



## సిఎంకు కృతజ్ఞతలు

**ప్రజాపక్షం/అడ్డగూడూరు:** జూబ్లీహిల్స్ ముఖ్యమంత్రి నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి తుంగతుర్తి నియోజకవర్గంలో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి తిరుమలగిరి సభను విజయవంతం చేసినందుకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు కృతజ్ఞతలు తెలిపారు.

## పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలి




**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యూటిఎఫ్ నార్కట్‌పల్లి మండల సభ్యత్వ క్యాంపియన్ జిల్లా ఉపాధ్యక్షులు నర్రా శేఖర్‌రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించారు. శుక్రవారం ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే ప్రమేషలను, బదిలీల ప్రక్రియ చేపట్టాలని సిపిఎస్ ను రద్దు చేస్తూ ,లోకసభలో బిల్లు పాస్ అయిన ఓపిఎస్ వారికి పెన్షన్‌పైన ఉన్న పిఆర్‌సి, డిఏ లను రద్దు చేయకుండా రాజ్యసభలో ప్రవేశపెట్టకముందే వెనకకు తీసుకోవాలని, డిప్యూటేషన్లు సక్రమమైన పద్దతిలో నిర్వహించాలని, పెండింగ్ లో ఉన్నటువంటి జిపిఎఫ్ టీఎస్ జేఎల్ఐ, మెడికల్ రియంబర్స్మెంట్, సరెండర్ లీవ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, పెండింగ్లో ఉన్న డిఎ బిల్లులను చెల్లించాలని,జూలై 2023 నాటికి గడువు తీరినటువంటి పిఆర్‌సినీ వెంటనే ప్రకటించాలని, ఎంఈఓ పోస్టులలో, డిప్యూటీ డిఈఓ ,జిల్లా విద్యాశాఖ అధికారి పోస్టులను రెగ్యులర్ అధికారులతో నింపాలని, రెసిడెన్షియల్ పాఠశాలలో టైం టేబుల్ ని మార్చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నర్రా రవిందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి ఆదినారాయణ,ప్రధాన కోశాధికారి వై నరేష్, విజయ్‌పాల్, దర్మయ్య, ప్రతాప్ రెడ్డి, సతీష్, ఏలెందర్, నరేష్ , రమేష్, రవి తదితరులు పాల్గోన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/హాలియా:** హాలియా పట్టణానికి చెందిన పోతులపల్లి లక్ష్మమ్మ ఇటీవల ఆకస్మికంగా మృతి చెందడంతో వారి కుటుంబానికి ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. శుక్రవారం హాలియా పట్టణ బిజెపి నాయకులు నంద్యాల ప్రవీణ్ ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కంకణాల నివేదిత రెడ్డి తరపున ఇటీవల మృతి చెందిన లక్ష్మమ్మ కుటుంబ సభ్యుడైన పోతులపల్లి రవిశంకర్ కు ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రవి శంకర్ కుటుంబానికి అన్నివేళలా ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ అండగా ఉంటుందని ప్రవీణ్ తెలిపారు. ఆయన వెంట నంద్యాల వేణు, పిట్టల సైదులు, కొండేటి అశోక్, గోవిందు, బొల్లంపల్లి మహేష్ ,వంశీ తదితరులు ఉన్నారు.



## ఆడబిడ్డలను ఆర్థికంగా
# అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం
- ఇందిరమ్మ రేలామహిళా శక్తి సంబరాల్లో మంత్రి పొంగులేటి
- బతుకమ్మలతో మంత్రికి ఘన స్వాగతం
- లబ్దిదారులకు చెక్కులు పంపిణీ






**ప్రజాపక్షం/భద్రాచలం :** ఆడబిడ్డలను ఆర్థికంగా బలోపేతం చేస్తూ కోటి మంది మ హిళలను కోటీశ్వరులను చే యడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం, ధ్యేయమని రెవెన్యూ,గృహనిర్మాణ, సమాచార,పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన భవన్లో నిర్వహించిన ఇందిరమ్మ రేలా మహిళశక్తి సంబురాలు కార్యక్రమానికి విచ్చేసిన మంత్రికి మహిళలు బతకమ్మలతో ఘనం స్వాగతం పలికారు. స్థానిక శాసనసభ్యులు డా.తెల్లం వెంకట్రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పినపాక ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు, మాజీ ఎంఎల్సి బాలసాని లక్ష్మీ నారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ విపాటిల్, ఐటిడిఏ పిఓ రాహుల్,ఏఎస్పి విక్రాంత్‌కుమార్ సింగ్‌తో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి తెంలగాణ గీతాలాపనతో కార్యక్రమానికి ప్రారంభించారు. ముం దుగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని మహిళా స్వయం శక్తి సంఘాల ద్వారా చేపడుతున్న పనులు, మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కల్పిస్తున్న ప్రగతి నివేదికను వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల సాధికారిత కోసం ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. వడ్డీలేని రుణాలు, మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన బీమా భద్రత పథకాలు, ఉచితబస్సు ప్రయాణం, ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్, రేషన్ కార్డులు, సబ్సిడి బియ్యం వంటి పథకాలు నిజమైన సంక్షేమ పాలనకు నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు చెప్పేది కాదని, చేతల్లో చేసి తూపించేందన్నారు. గత పాలనకు పవలా వడ్డీ పథకాన్ని రద్దు చేసి మహిళలు కుదేల్లయ్యేలా చేశారని, కానీ మీ ప్రభుత్వం 18 నెలల్లోనే రూ.865 కోట్లను మహిళా సంఘాల ఖాతాల్లో జమ చేసినట్లు మంత్రి చెప్పారు.అదే విధంగా మహిళా సభ్యులు బీమా పథకాన్ని పునరద్దురించి సహజ మరణానికి రూ.2 లక్షలు, ప్రమాదమరణానికి రూ.10 లక్షలు బీమా కల్పించామన్నారు. గత పాలనలో 18 నుండి 60 ఏళ్ల వయస్సు ఉన్న మహిళలకే స్వయం సహాయక సంఘాల్లో సభ్యత్వం ఉండేదని, ఇప్పుడు 15 ఏళ్ల నుండి 65 ఏళ్ల వయస్సు గల మహిళలకు సభ్యత్వ అవకాశాన్ని కల్పించడం ద్వారా లక్షలాది మంది లబ్దిపొందుతున్నారన్నారు. పేదలకు ఇళ్లను నిర్మించేందుకు జిల్లాలో అశ్వారావుపేట నియోజకవర్గానికి తొలదిశలో 4500 ఇళ్లు మంజూరు చేశామని, భద్రాచలం నియోజకవర్గంలో అదనంగా 1500 ఇళ్లు మంజూరీకి ఆదేశాలు జారీచేసినట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్లను నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. వెయ్యి సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకుల నిర్వహణ, మహిళా సంఘాల పేరుపై బస్సులు కొనుగోలు వంటి కార్యక్రమాలు చేపట్టామని, కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గత పాలనలో పదేళ్ల పాటు పేదలకు రేషన్ కార్డులు ఇవ్వలేదని, ఆరోగ్యానికి హానికరమైన లావు బియ్యం ఇచ్చారని చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి రాగానే రేషన్ కార్డులతోపాటు పోషక విలువలు ఉన్న సన్నబియ్యాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. రైతుల్లో ఆత్మవిశ్వాసం పెరిగిందని, 60వేల ఉద్యోగాలు ఇచ్చామని, త్వరలో 40వేల నియామకాలు చేపడతామన్నారు. ఇందిరమ్మ ఇళ్లపథకంలో భాగంగా ఈ నియోజకర్గంలో రూ.24కోట్ల 57లక్షల 65వేల 487 రూపాయలు కేటాయించినట్లు చెప్పారు. ప్రతీ సోమవారం లబ్దిదారుల ఖాతాల్లో నగదు జమలవుతున్నట్లు తెలిపారు. అనంతరం ఎంఎల్ఏ డా.తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా 390 మహిళా సంఘాలకు సుమారు 40వేల మందికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా ఆహారపదార్థాలు తయారు చేయడంలో భద్రాచలానికి దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉందన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. కలెక్టర్ జితేష్ విపాటిల్, ఐటిడిఏ పిఓ రాహుల్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. అనంతరం భద్రాచలం నియోజకవర్గంలోని 268 స్వయం సహాయక సంఘాలకు రూ.17.64కోట్లు, బ్యాంకు లికేంజీ ద్వారా 268 స్వయం సహాయక సంఘాలకు రూ.17.64 కోట్లు,లోన్ బీమా ద్వారా 17 మంది సభ్యులకు రూ.22 లక్షల 49 వేల230 లను లబ్దిదారులకు చెక్కుల రూపంలో పంపిణీ చేశారు. అనంతరం మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన స్టాన్స్‌ను పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా రామాలయ మాఢవీధుల నిర్మాణం కోసం జరుగుతున్న తొలగింపు పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం విఓను పూర్తి వివరాలు అడిగి తెలుకున్నారు. ఈ కార్యక్రమంలో జేడ్పి సిఇఓ నాగలక్ష్మి, డిఎస్ఓ రుక్మిణి, భద్రాచలం తహశిల్దార్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సమైఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# మహిళల సాధికారతే ప్రభుత్వ లక్ష్యం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాష్ట్రంలోని మహిళల సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎస్‌వీ గార్డెన్స్‌లో నియోజకవర్గంలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు, సంఘాలకు సుమారు రూ.58,64,30,239 విలువగల రుణాల చెక్కును 4,197 మంది లబ్ధిదారులకు పంపిణి చేసి ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని మండలాల్లో 568 సంఘాలకు రూ.54,83,96,009 పంపిణి చేసినట్ల తెలిపారు. అదేవిధంగా జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అధికారి వై.శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 3911 సంఘాలకు రూ.181కోట్లను లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో శేషగిరిశర్మ, మాతంగి రమేష్, సరిత, జితేందర్‌రెడ్డి, డీపీఎంలు సోమయ్య, రామలింగం, ఏపీడీ శ్రవణ్‌కుమార్, ఎస్.రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా యాదగిరి

**ప్రజాపక్షం/ రామన్నపేట:** చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీలోకి రామన్నపేట పట్టణానికి చెందిన రామన్నపేట పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు రచ్చ యాదగిరిని తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులుగా, బూరుగు వెంకటేశంను రాష్ట్ర కమిటీ సలహా మండలి సభ్యులుగా నియమిస్తూ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసి నియామకపత్రాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి నివేదికను రాష్ట్ర కమిటీకి అందచేస్తామన్నారు. రాష్ట్రంలో ఏ వృత్తిదారులకు లేని విధంగా చేనేత వృత్తిదారులకే జియోటాడ్ విధానం అమలు చేయడం సరికాదని, చేనేత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న ప్రతి ఒక్కరికి జియోట్యాగ్ ఇవ్వాలన్నారు. నియామకానికి కృషి చేసిన అధ్యక్షుడు రాపోలు వీరమోహన్, ప్రధాన కార్యదర్శి మేడం రామకృష్ణ, కోశాధికారి జల్లె రఘులకు కృతజ్ఞతలు తెలిపారు.

# యువ కవి సమ్మేళనం, సాహిత్య సదస్సు కరపత్రం విడుదల




**ప్రజాపక్షం/ రామన్నపేట:** తెలంగాణ సాహితి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 20న నల్లగొండలో నిర్వహించే యువకవి సమ్మేళనం, సాహిత్య సదస్సు కరపత్రాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వెంకటేశ్వర్ రావు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో సృజనాత్మకత శక్తి పెంపొందించే విధంగా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో తోడ్పడుతాయని అన్నారు. తెలుగువాఖ అధ్యక్షుడు, తెలంగాణ సాహితి ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షుడు డాక్టర్ తండు కృష్ణకౌండిన్య మాట్లాడుతూ యువ కవి సమ్మేళనానికి అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమి పూర్వ అధ్యక్షులు డాక్టర్ నందిని సిధారెడ్డి, సాహితివేత్త ఏనుగు నరసింహారెడ్డి, ఆనందచారి, బెల్లి యాదయ్య, పగడాల నాగేందర్, నర్ర ప్రవీణ్‌రెడ్డి, ముదిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, పెరుమాళ్ల వెంకటేశం, శంకరయ్య, ఆనంద్, నరసింహా పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో చినబాబు, వెంకట్‌గౌడ్, కిషన్, గోపికృష్ణ, బాసరాజు యాదగిరి, వేముల సైదులు, మంకాల కుమారస్వామి, తిరుమలేష్, ప్రసాద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిడిఒకు, ఎస్ఐకు సన్మానం




**ప్రజాపక్షం/ రామన్నపేట:** రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రామన్నపేట ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన శ్రీరాములు, రామన్నపేట ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన నాగరాజులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ జమీరొద్దిన్, మాజీ ఉప సర్పంచ్ కూనూరు కృష్ణ, కోట సుధాకర్, గురుకు శివ, బొడ్డు సాలయ్య, బొడ్డు శంకరయ్య, కొమ్ము శేఖర్, మీర్జా అస్లాంబేగ్, లవణం సాయి, మహమ్మద్ కరీం, పోలగోని నరసింహా తదితరులు ఉన్నారు.

# జగదీశ్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/ రామన్నపేట:** రాష్ట్ర మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర నాయకులు కాల్వ శ్రవణ్ హైద్రాబాద్‌లో ఆయనను కలుసుకోని పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపార. ఆయన వెంట యువజన నాయకులు తదితరులు ఉన్నారు.



**ప్రజాపక్షం/డిండి;** మాజీ విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట ఎంఎల్ఏ గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని జగదీష్‌రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన దేవరకొండ బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు వద్త్య రమేష్‌నాయక్ శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్‌లో

- ఆరుగురు మావోయిస్టులు హతం
- కొనసాగుతున్న కాల్పులు

**ప్రజాపక్షం/భద్రాచలం :** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మరోసారి ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. శుక్రవారం నారాయణ్‌పూర్ జిల్లాలో భద్రతా బలగాలు మావోయిస్టులకు నడుమ చోటు చేసుకున్న ఎన్‌కౌంటర్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు ఆ రాష్ట్ర పోలీసు వర్గాలు వెల్లడిస్తున్నాయి. భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య మధ్యహ్నం నుండి పలుమార్లు కాల్పులు జరిగాయని, చీకటి పడే సమయం వరకు ఎన్‌కౌంటర్ చోటుచేసుకున్నప్రాంతం నుండి ఆరు మృతదేహాలు స్వాదీనం చేసుకున్నారు. ఏకే 47, ఎస్ఎల్ఆర్ రైఫిల్స్, ఇతర ఆయుధాలు, పేలుడు పదార్థాలు, నిత్యవసర సరుకులు స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. కాగా ఆపరేష్ ఇంకా కొనసాగుతోంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# మంత్రి పొంగులేటికి ఘన స్వాగతం



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** భద్రాచలం పర్యటనకు వెళ్తున్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మార్గమధ్యంలో తన అనుచరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల గోపాల్‌రెడ్డి నివాసం దగ్గర ఆగి, స్థానిక అభిమానులు, కార్యకర్తలతో ముచ్చటించారు. ఈసందర్భంగా మంత్రి శ్రీనివాస్‌రెడ్డిని చూసేందుకు భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. పడమటి నరసాపురంలో ఆగిన మంత్రికి స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నరసాపురం గ్రామంలో నెలకొన్న పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. స్థానికుల సమస్యలను ఓపికగా విన్నారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ పర్యటన మంత్రికి ప్రజలకు మధ్య ఉన్న సన్నిహిత సంబంధాన్ని మరోసారి చాటి చెప్పింది. ఈకార్యక్రమంలో అభిమానులు కోదుమూరి మల్లికార్జున్, దామెర్ల శ్రీకాంత్, గుగులోతు లచ్చు, లేళ్ల అప్పిరెడ్డి, బాదావత్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.